
సాక్షి
పశ్చిమగోదావరి
శుక్రవారం । 3 । ఫిబ్రవరి । 2023



పారిజాతగిరిలో సీజీఎం
జంగారెడ్డిగూడెం: గోకులతిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని విద్యుత్ శాఖ సీజీఎం రవికుమార్, హెచ్ఆర్డీ జీఎం రాజు (విశాఖ) సందర్శించారు.



పవళింపు సేవ
ఆగిరిపల్లి: ఆగిరిపల్లిలోని శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి రథసప్తమి ఉత్సవాలు పవళింపు సేవతో ఘనంగా ముగిశాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.



వెండి విరాళం
తాడేపల్లిగూడెం రూరల్: ముత్యాలాంబపురంలో ముత్యాలమ్మవారి చీర నిమిత్తం పెంటపాడు మండలం దర్శిపర్రుకి చెందిన మహిళలు 1.750 కిలోల వెండిని సమర్పించారు.

బాల్య వివాహాల కట్టడి

చైతన్యం.. మెరుగైన జీవనం
- గ్రామస్థాయి నుంచి కమిటీల ఏర్పాటు
- విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు
- బాలికా విద్యపై ప్రత్యేక శ్రద్ధ
- జిల్లాలో తగ్గిన బాల్య వివాహాలు



బాల్య వివాహాల నిరోధంపై అధికారులు, కమిటీలతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రశాంతి (ఫైల్)

భీమవరం(ప్రకాశం చౌక్): రాష్ట్రంలో బాల్యవివాహాలు జరగకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తోంది. ప్రధానంగా బాలికా విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ కార్యక్రమాలు అమలుచేస్తోంది. జిల్లాలో బాల్య వివాహాలను నిరోధించడంపై కలెక్టర్ పి.ప్రశాంతి ప్రత్యేక దృష్టి సారించారు. కమిటీలు ఏర్పాటుచేసి తరచూ సమావేశమవుతూ సలహాలు, సూచనలు ఇస్తున్నారు. గతనెలలో నాలుగు బాల్యవివాహాలను కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు అడ్డుకున్నారు. ప్రతి నెలా బాల్య వివాహాలపై ఆడిట్ చేసి నూరు శాతం కట్టడికి చర్యలు తీసుకుంటున్నారు.

పెద్ద ఎత్తున అవగాహన

బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలపై విద్యా, వైద్యా, పోలీసు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ అధికారులచే విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాఠశాలల్లో, గ్రామాల్లో విద్యార్థినుల దగ్గర నుంచి తల్లిదండ్రుల వరకూ చైతన్యం తీసుకువచ్చేలా ప్రయత్నిస్తున్నారు. బాల్యవివాహాల వల్ల అమ్మాయిల్లో వచ్చే ఆరోగ్య సమస్యలు, చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నారు.

సంక్షేమంతో మారిన బతుకులు

బాల్యవివాహాలు ఎక్కువగా పేద కుటుంబాల్లో జరుగుతుంటాయి. ఆర్థిక ఇబ్బందులతో అమ్మాయిలను చదువు మాన్పించి వివాహాలు చేస్తుంటారు. ఇలాంటి పేద కుటుంబాలకు ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. అర్హులైన పేదలకు పలు పథకాలు అమలుచేస్తోంది. దీంతో పాటు బాలికా విద్యను ప్రోత్సహిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇంటర్ వరకు అమ్మఒడి, ఆపై చదువులకు పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన వంటి పథకాలు అమలు చేస్తుండటంతో అమ్మాయిల చదువుకు తల్లిదండ్రుల ఇబ్బందులు తొలగాయి. తమ పిల్లలను చదివించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతూ బడులకు పంపుతున్నారు. దీంతో బాల్య వివాహాల సంఖ్య క్రమేపీ తగ్గుతోంది.

గతంలో పెద్ద సంఖ్యలో..

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జిల్లావ్యాప్తంగా బాల్యవివాహాలు పెద్ద సంఖ్యలో జరిగాయి. అధికారులకు సమాచారం అందకుండా స్థానికంగా ఉండే నాయకులు జాగ్రత్తలు తీసుకుంటూ గుట్టుచప్పుడు కాకుండా వివాహాలు జరిపించేవారు. అయితే ప్రస్తుతం పరిస్థితి మారింది. రాష్ట్రంలో బాల్యవివాహాలను అడ్డుకోవాలని, అమ్మాయిలంతా చదువుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ప్రజాప్రతినిధులు, అధికారులను అప్రమత్తం చేశారు. స్థానిక నాయకులు, అధికారుల సమన్వయంతో బాల్యవివాహాలను అడ్డుకుంటున్నారు.

విద్య.. వసతి సౌకర్యాలు

బాల్య వివాహాలను అడ్డుకున్న తర్వాత అమ్మాయిలు చదువుకోవడానికి, వసతికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో బాల సదన్‌లు మూడు, ఒక కళాశాల ఉన్నాయి. 10 తరగతి వరకు విద్యార్థినులు బాల సదన్‌లో ఉంటారు. ఇవి ఏలూరు జిల్లాలో దెందులూరులో, పశ్చిమగోదావరి జిల్లాలో తణుకు, ఆకివీడులో ఉన్నాయి, ఇంటర్ ఆపై చదివే విద్యార్థినుల కోసం తణుకులో ఇంటర్ నుంచి డిగ్రీ వరకు కళాశాల ఉంది. ఇక్కడ ఉచితంగా విద్యను అందించడంతో పాటు వసతి కూడా కల్పిస్తారు. అలాగే స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జీఓలు నిర్వహించే 18 హోమ్‌లు కూడా ఉన్నాయి.

కమిటీల ఏర్పాటు

జిల్లాలో బాల్య వివాహాలను అడ్డుకునేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకూ కమిటీలు ఏర్పాటుచేశారు
- గ్రామస్థాయి కమిటీలో పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో బాల్య వివాహాల నిరోధక అధికారులుగా పనిచేస్తారు.
- మండల స్థాయి కమిటీలో తహసీల్దార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, సీడీపీవో పనిచేస్తారు.
- డివిజన్ స్థాయి కమిటీలో రెవెన్యూ డివిజనల్ అధికారి, సీఎంపీఓ పనిచేస్తారు.
- జిల్లా కమిటీలో కలెక్టర్ ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తారు.
- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు నోడల్ ఆఫీసర్లుగా పనిచేస్తారు.
- బాల్య వివాహంపై సమాచారం అందిన వెంటనే కమిటీ సభ్యులు అక్కడకు వెళ్లి అడ్డుకోవడంతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. బాల్య వివాహానికి కారణాలు తెలుసుకుని సమస్యలుంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.

రెండేళ్ల జైలు

బాల్యవివాహాల నిషేధిత చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు చేసిన, ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదు చేసి రెండేళ్ల జైలు, రూ.లక్ష జరిమానా విధించే అవకాశం ఉంది. ఒక్కోసారి జైలు, జరిమానా విడివిడిగా పడే అవకాశం ఉంది.

ప్రత్యేక శ్రద్ధ

జిల్లాలో బాల్య వివాహాలను నిరోధించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. గ్రామ, మండల, డివిజన్ స్థాయిల్లో కమిటీలు ఏర్పాటుచేశాం. కమిటీలను, అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాం. ప్రతి నెలా బాల్య వివాహాలపై ఆడిట్ చేసి నిర్లక్ష్యంగా ఉండే అధికారులపై చర్యలు తీసుకుంటున్నాం. బాల్య వివాహాల అనర్థాలను తెలిపేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుంటే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 181కు లేదా 79015 97269 నంబర్‌కు తెలియజేయాలని ప్రజలను కోరుతున్నాం.

– పి.ప్రశాంతి, కలెక్టర్

విద్యుత్ ప్రమాదాల నివారణకు శిక్షణ

ఈపీడీసీఎల్ హెచ్ఆర్డీ సీజీఎం రవికుమార్



జంగారెడ్డిగూడెం: విద్యుత్ ప్రమాదాల నివారణకు సిబ్బందికి ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ హెచ్ఆర్డీ చీఫ్ జనరల్ మేనేజర్ ఎ.రవికుమార్ చెప్పారు. జంగారెడ్డిగూడెం విద్యుత్ డివిజన్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలు, విద్యుత్ సరఫరా, అవినీతి ఫిర్యాదులు తదితర అంశాలను పరిశీలించేందుకు తాను వచ్చానన్నారు. ఉద్యోగుల సర్వీస్ సమస్యలు, పెన్షన్‌లు, కుటుంబాలకు సంబంధించి ఫ్యామిలీ పెన్షన్‌లు సక్రమంగా అందుతున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనే విషయాలు తెలుసుకున్నామన్నారు. ప్రమాదాలకు సంబంధించి పరిహారం సరైన సమయంలో వచ్చిందా లేదా అనేది పరిశీలిస్తున్నామన్నారు. విద్యుత్ సమస్యలు, అవినీతి ఆరోపణలు ఉంటే విద్యుత్ కార్యాలయాల్లోని జగనన్న కంప్లయింట్ బాక్సుల్లో ఫిర్యాదులు వేయవచ్చన్నారు. ప్రమాదాల సమయంలో సిబ్బంది ప్రాణహాని నివారించేందుకు శిక్షణ దోహదపడుతుందని, శిక్షణ నిరంతర ప్రక్రియ అని అన్నారు.

పునరావాస కాలనీల్లో ప్రత్యేక చర్యలు

పోలవరం పునరావాస కాలనీలకు సంబంధించి విద్యుత్ సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ఆయా కాలనీలను అనుసంధానిస్తూ సబ్‌స్టేషన్ల నిర్మాణం కూడా చేపట్టామన్నారు. ప్రస్తుతం చీమలవారిగూడెంలో నూతన సబ్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నామన్నారు. ప్రజావసరాలు దృష్ట్యా జంగారెడ్డిగూడెంలో 4 ఫీడర్లు ఏర్పాటు చేశామని, ఈ క్రమంలోనే స్థానిక బైనేరు వద్ద సబ్‌స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. హెచ్ఆర్డీ జీఎం యూఆర్‌కే రాజు, జంగారెడ్డిగూడెం డివిజన్ ఈఈ కేఎం అంబేద్కర్ పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

హెల్మెట్ వాడకం తప్పనిసరి
జిల్లా ఎస్పీ రవిప్రకాష్



జువ్వలపాలెంలో అవగాహన కల్పిస్తున్న ఎస్పీ

కాళ్ల: వాహనచోదకులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు రక్షించుకోవచ్చని ఎస్పీ యు.రవిప్రకాశ్ అన్నారు. గురువారం జువ్వలపాలెంలో వాహన చోదకులకు అవగాహన కల్పించారు. జిల్లాలో 25 పోలీస్‌స్టేషన్లు ఉన్నాయని, హెల్మెట్ లేని వాహనచోదకులను ఆపి వారికి అపరాధ రుసుం విధించకుండా, ప్రతి స్టేషన్ పరిధిలో రెండు గంటలపాటు హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈనెల 1 నుంచి వచ్చేనెల 1 వరకు రోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జిల్లావ్యాప్తంగా హెల్మెట్ వాడకంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ డ్రైవ్‌లో వాహన చోదకులకు ఎటువంటి జరిమానా విధించకుండా, వాహనాన్ని సీజ్ చేసి అక్కడే హెల్మెట్ కొనిపించడం లేదా ఇంటి వద్ద ఉంటే తెప్పించిన తర్వాత వాహనాన్ని విడుదల చేస్తున్నామన్నారు. వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఆకివీడు సీఐ గీతారామకృష్ణ, కాళ్ల ఎస్సై ఆర్.మల్లికార్జునరెడ్డి, ఏఎస్సై రామరాజు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ
జగ్గయ్యపేట అర్బన్: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని ఉక్కు కళావేదికలో జరిగిన 66వ ఏపీ స్టేట్ స్కూల్‌గేమ్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్–2023 పోటీలు ముగిశాయి. గురువారం విజేతలకు బహుమతులు అందించారు. అండర్–19 బాలుర విభాగంలో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఎ.అరుణేష్‌బాబు విజేతగా నిలిచాడు. అండర్–17, 19 బాలబాలికల కేటగిరీల్లో సుమారు 290 మంది పాల్గొన్నారు.

మేజిస్ట్రేట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం
ఏలూరు (టూటౌన్): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని కొవ్వూరు రెండో స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పోస్టును తాత్కాలిక పద్ధతిపై భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి ప్యానెల్‌లో తమ పేర్లు చేర్చడానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఈనెల 15 లోపు జిల్లా జడ్జి, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్టు, ఏలూరుకు అందేలా పంపాలని పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.15 వేల గౌరవ వేతనంగా చెల్లిస్తారని తెలిపారు. ఏపీ హయ్యర్ జ్యుడీషియల్, ఏపీ జ్యుడీషియల్ మినిస్టీరియల్ సర్వీసెస్‌లో లా డిగ్రీ కలిగి, జిల్లా మున్సిఫ్ కోర్టు స్థాయిలో హెడ్ క్లర్క్ స్థాయి, అంతకంటే ఎక్కువ స్థాయి లా డిగ్రీ కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఏపీ హైకోర్ట్ సర్వీసెస్ నందు సెక్షన్ ఆఫీసర్, ఆపై స్థాయి లేదా 45 ఏళ్ల దాటి బార్ అసోసియేషన్‌లో కనీసం ఐదేళ్ల ప్రాక్టీస్ చేసిన వారు అర్హులని తెలిపారు. నోటిఫికేషన్ తేదీనాటికి 65 సంవత్సరాలు పూర్తి చేయడానికి కనీసం ఒక సంవత్సరం ఉన్నవారు మాత్రమే అర్హులుగా పేర్కొన్నారు. రిటైర్డ్ జ్యుడీషియల్ అధికారికి ప్రాధాన్యమిస్తామని, నోటిఫికేషన్‌ను అన్ని కోర్టుల్లోని నోటీసు బోర్డుల్లో, ఏలూరు, భీమవరం కలెక్టరేట్లలో, జిల్లాలోని అన్ని బార్ అసోసియేషన్లలోని నోటీసు బోర్డుల్లో ప్రదర్శించాలని ఆదేశించినట్లు తెలిపారు.

21 కిలోల గంజాయి స్వాధీనం
తణుకు: గంజాయి రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి సుమారు 21 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ ముత్యాల సత్యనారాయణ తెలిపారు. స్థానిక అజ్జరం కాలనీ రోడ్డులో టిడ్కో గృహాల వద్ద గంజాయి నిల్వ ఉన్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు దాడి చేశారు. పట్టణానికి చెందిన షేక్ కమల్ అతని కుమారుడు ఇబ్రహీంతోపాటు ఇరగవరం మండలం రేలంగికి చెందిన కర్రి రాంబాబు, కోడెల సాయిప్రసాద్‌కు గంజాయి విక్రయిస్తుండగా దాడి చేసి పట్టుకున్నామన్నారు. వారి నుంచి గంజాయి స్వాధీనం చేసుకుని నిందితులను గురువారం కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు సీఐ చెప్పారు.

వెబ్‌సైట్‌లో ఎన్ఎంఎంఎస్ హాల్‌టికెట్లు
ఏలూరు (ఆర్ఆర్‌పేట): 2022–23 విద్యా సంవత్సరానికి ఈనెల 5న జరుగనున్న ఎన్ఎంఎంఎస్ పరీక్షకు హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఏలూరు డీఈఓ ఎంవీ అవధాని ఓ ప్రకటనలో తెలిపారు. 5వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ పరీక్ష నిర్వహిస్తారని, బీఎస్ఈ ఏపీ వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. స్కూల్ లాగిన్ ద్వారా ప్రధానోపాధ్యాయులను సంప్రదించి హాల్‌టికెట్లు పొందవచ్చని సూచించారు.

పేదల వైద్యానికి పెద్దపీట

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: రాష్ట్రంలో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు సీఎం జగన్ పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం, దేవదాయశాఖ మంత్రి కొట్టుసత్యనారాయణ అన్నారు. పట్టణంలోని 26వ వార్డులో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలోని రామారావుపేటలో రూ.1.08 కోట్లతో వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతోపాటు కడకట్ల ప్రాంతంలో సెంటర్‌కు సొంత భవన నిర్మాణం త్వరలో పూర్తవుతుందన్నారు. ఒక్కో హెల్త్ సెంటర్ ద్వారా 25 వేల మందికి వైద్యం అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా గర్భిణులు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. దివంగత సీఎం వైఎస్సార్ రూపొందించిన ఆరోగ్యశ్రీ, 108 పథకాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. పట్టణంలో సూపర్ స్పెషాలిటీ పిల్లల ఆస్పత్రి ఏర్పాటుకు సీఎం జగన్ సుముఖత వ్యక్తం చేశారన్నారు. పట్టణంలో 40 ఎకరాల స్థలాన్ని సిద్ధం చేశామన్నారు. డీఎంహెచ్ఓ డి.మహేశ్వరరావు, డీఐఓ డాక్టర్ సుధ, మలేరియా సబ్‌యూనిట్ అధికారి వై.లక్ష్మణరావు, మున్సిపల్ కమిషనర్ బి.బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల బడ్జెట్

తాడేపల్లిగూడెం రూరల్: కేంద్ర బడ్జెట్ ఎన్నికల బడ్జెట్‌గా మాత్రమే ఉందని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అన్నారు. మండలంలోని నీలాద్రిపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే ఆ రాష్ట్రానికి కేటాయింపులు చేసినట్టు తెలుస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం కేంద్ర బడ్జెట్‌లో మొండిచేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్‌కు, ఉక్కు కర్మాగారానికి, రైల్వే ప్రాజెక్టులకు కేటాయింపులు శూన్యమన్నారు. విభజన సమస్యలను పరిష్కరించే ఆలోచన కూడా ఈ బడ్జెట్‌లో కేంద్రానికి లేదని స్పష్టమవుతోందన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ అమలుచేస్తున్న నాడు–నేడు, ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్ వంటి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలుచేసే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోందన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజన వికాసం

కలెక్టర్ ప్రశాంతి



విద్యార్థుల ప్రాజెక్టులు తిలకిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

సాక్షి, భీమవరం: విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల సృజనాత్మకత వికసిస్తుందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. స్థానిక చింతలపాటి బాపిరాజు మెమోరియల్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను గురువారం ఆమె ప్రారంభించారు. విద్యార్థుల ప్రాజెక్టులను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం పలు అవకాశాలు కల్పించిందన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనల్లో ఫలితాల ద్వారా వారి మేధస్సు తెలుస్తుందన్నారు. పోటీతత్వం పెంచడానికి ఇది సరైన వేదిక అన్నారు. విద్యార్థుల్లో ప్రేరణ కలిగించి ఉన్నత శిఖరాలను చేరుకునేలా చేస్తుందన్నారు. విద్యార్థులు ఆలోచనలకు పదును పెడుతూ సమాజహితమైన ప్రాజెక్టులు రూపొందించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ దిశగా ప్రోత్సహించాలని కోరారు. ముందుగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ, సమగ్ర శిక్ష ఏపీసీ పి.శ్యామ్‌సుందర్, జిల్లా స్పోర్ట్స్ అధికారి పి.సురేంద్రబాబు, తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీఓ ఎస్ఎస్ రామచంద్రప్రభు, డీఎన్నార్ కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలు : క్విజ్ పోటీలు నిర్వహించగా 23 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వి.ఉమాశంకర్ (దొడ్డిపట్ల జెడ్పీహెచ్ఎస్) ప్రథమ, ఎం.అభినవ్ (తేతలి జెడ్పీహెచ్ఎస్) ద్వితీయ, సీహెచ్ లీలాసత్య శ్రీనాథ్ (మట్లపాలెం జెడ్పీహెచ్ఎస్) తృతీయ స్థానంలో నిలిచారు.

• గడపగడపకూ సంక్షేమం



తాడేపల్లిగూడెం రూరల్: నీలాద్రిపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సంక్షేమ పథకాల బ్రోచర్ అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

క్రీడలను ప్రోత్సహించడంలో సాక్షి కృషి ప్రశంసనీయం


రిబ్బన్ కట్‌చేసి క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఆర్డీఓ దాసి రాజు, చిత్రంలో గాదిరాజు బాబు తదితరులు

- ఆర్డీఓ దాసి రాజు
- ఉత్కంఠ భరితంగా సాగిన తొలిరోజు క్రికెట్ మ్యాచ్‌లు

సాక్షి, భీమవరం: క్రీడలను ప్రోత్సహించేందుకు సాక్షి మీడియా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు క్రీడాకారులకు ఎంతో ప్రయోజనకరమని భీమవరం ఆర్డీఓ దాసి రాజు అన్నారు. భీమవరం డీఎన్నార్ కళాశాలలోని గన్నాబత్తులవారి క్రీడా మైదానంలో వారం రోజుల పాటు నిర్వహించే జిల్లా స్థాయి సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీఓ రాజు గురువారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. క్రికెట్‌లో మన జిల్లా నుంచి జాతీయ స్థాయికి వెళ్లిన క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. మరో అతిథి డీఎన్నార్ కళాశాల సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) మాట్లాడుతూ గత ఐదేళ్లుగా సాక్షి మీడియా ఎంతో ప్రతిష్టాత్మకంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం, ఇందుకు తమ కళాశాలను ఎంచుకోవడంతో సంతోషదాయమని అన్నారు. వారం రోజులు పాటు నిర్వహించే పోటీల్లో దాదాపు 26 టీమ్‌లు పాల్గొనడం విశేషమన్నారు. తొలుత ఆర్డీఓ రాజు క్రికెట్ పోటీల పిచ్‌ను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. భీమవరంలోని డీఎన్నార్ కళాశాల, బీవీ రాజు కళాశాలల టీమ్‌లను పరిచయం చేసుకున్నారు. ఆర్డీఓ రాజు బ్యాటింగ్ చేయగా గాదిరాజు సత్యనారాయణరాజు బౌలింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సాక్షి తాడేపల్లిగూడెం బ్రాంచి మేనేజర్ వెంకట శివుడు, సిబ్బంది, డీఎన్నార్, బీవీరాజు కళాశాలలో పీడీలో నర్సింహరాజు, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

Regional Sponsor
APMDC | APMDC FOUNDATION

SAKSHI
SAKSHI DIGITAL
MEDIA GROUP

మొదటి మ్యాచ్ విజేత విష్ణు జట్టు


మొదటి మ్యాచ్ విజేత విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల జట్టు

సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఉత్కంఠగా సాగాయి. మొదటి మ్యాచ్ భీమవరం విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల, డీఎన్నార్ కళాశాలల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన విష్ణు కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 51 పరుగులు చేయగా, ఛేదనలో డీఎన్నార్ కళాశాల జట్టు 6 వికెట్ల నష్టానికి 48 పరుగులు చేసింది. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో విష్ణు కళాశాల 3 పరుగుల తేడాతో విజయం సాధించింది.

సీఆర్‌ఆర్‌పై స్వర్ణాంధ్ర గెలుపు


మూడో మ్యాచ్ విజేత స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు

మూడో మ్యాచ్‌లో స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (నర్సాపురం), సీఆర్ రెడ్డి ఫార్మసీ కళాశాల (ఏలూరు) జట్లు తలపడ్డాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన స్వర్ణాంధ్ర జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 102 పరుగులు చేసింది. ఛేదనలో సీఆర్‌రెడ్డి కళాశాల జట్టును 33 పరుగులకే ఆలౌట్ చేసి స్వర్ణాంధ్ర విజయం సాధించింది.

ఎస్‌ఆర్‌కేఆర్ జట్టుకు భారీ విజయం

రెండో మ్యాచ్‌లో ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల (భీమవరం) జట్టు మొదటి నుంచీ ఆధిక్యం ప్రదర్శించి వెస్ట్ గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కళాశాల (నల్లజర్ల)పై భారీ విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన ఎస్‌ఆర్‌కేఆర్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 148 భారీ స్కోరు నమోదు చేసింది. సోహెల్ 103 పరుగులతో సెంచరి సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం ఎస్‌ఆర్‌కేఆర్ జట్టు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని 25 పరుగులకే ఆలౌట్ చేసింది.


రెండో మ్యాచ్ విజేత ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు, 103 పరుగులు చేసిన బ్యాటర్ మహ్మద్ సోహెల్

నేటి మ్యాచ్‌లు ఇవీ..

1. ఎస్‌సీఐబీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల (తణుకు), డీఎన్నార్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (భీమవరం)
2. సర్‌సీఆర్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఏలూరు), శ్రీ విష్ణు కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (భీమవరం)
3. ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఏలూరు), బీవీ రాజు కళాశాల (భీమవరం)

SPL SAKSHI PREMIER LEAGUE

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ

యూనిట్ ఆఫీస్ - తణుకు

టెండరు మరియు వేలం ప్రకటన

ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, తణుకు, ఏలూరు మరియు కాకినాడ యూనిట్‌లలో క్రింద తెలుపబడిన నిలువలుగల వరి విత్తనములు, మినుములు, పెసలు, కందులు, జీలుగ, వరి రిజక్షన్, నువ్వులు, శెనగలు మరియు డ్యామేజ్ సంచులకు గాను టెండరు మరియు బహిరంగ వేలం ది.15-02-2023న తణుకు యూనిట్ ఆఫీసు నందు జరుపబడును. ఆసక్తి గలవారు రూ.500/- చెల్లించి టెండరు ఫారం ఆఫీసు పనిదినములందు ఉ.10 గం.ల నుండి సా. 5 గం.లలోగా పొందగలరు. ఈ క్రింది తెలిపిన విధంగా ధరావత్తు సొమ్ము APSSDC Ltd., విజయవాడ పేరు మీద డి.డి. తీసి టెండరు ఫారంకు జతచేసి తేది.15-02-2023 మధ్యాహ్నం 2.00 గం.లలోగా టెండరు బాక్స్‌లో వేయగలరు. అదే రోజు 3.00 గం.లకు టెండరు ఫారం తెరవబడును.

క్ర.సం.	రకము	తణుకు / ఏలూరు	ధరావత్తు సొమ్ము
1	వరి, యం.టి.యు. 7029	63.60 క్వింటాళ్ళు	రూ.1,50,000/-
2	వరి యం.టి.యు- 1064	26.40 క్వింటాళ్ళు	
3	వరి యం.టి.యు- 1121	87.60 క్వింటాళ్ళు	
4	వరి యం.టి.యు- 1061	9.30 క్వింటాళ్ళు	
5	వరి యం.టి.యు- 1224	12.00 క్వింటాళ్ళు	
6	వరి బి.పి.టి.- 5204	11.50 క్వింటాళ్ళు	
7	మినుములు పి.యు. - 31	7.62 క్వింటాళ్ళు	రూ.50,000/-
8	పెసలు ఐ.పి.ఎమ్.- 2-14	2.96 క్వింటాళ్ళు	
9	కందులు యల్.ఆర్.జి.- 52	0.08 క్వింటాళ్ళు	
10	పిల్లి పెసర	3.12 క్వింటాళ్ళు	
11	జీలుగ	0.75 క్వింటాళ్ళు	
12	వరి రిజక్షన్	32.00 క్వింటాళ్ళు	
13	70 కే.జీ.ల డ్యామేజ్ సంచులు	7500 నెంబర్లు	రూ.1,00,000/-
14	30 కే.జీ.ల డ్యామేజ్ సంచులు	1100 నెంబర్లు	
క్ర.సం.	**రకము**	**కాకినాడ**	**ధరావత్తు సొమ్ము**
1	వరి యం.టి.యు- 1064	94.20 క్వింటాళ్ళు	రూ.50,000/-
2	వరి యం.టి.యు- 7029	76.80 క్వింటాళ్ళు	
3	వరి యం.టి.యు- 1121	45.00 క్వింటాళ్ళు	
4	మినుములు పియు - 31	0.80 క్వింటాళ్ళు	
5	నువ్వులు	0.94 క్వింటాళ్ళు	
6	శెనగలు జె.జి. - 11	350.25 క్వింటాళ్ళు	రూ.50,000/-

సరుకు గల గోడౌన్ వివరములకు ఆఫీసు నందు సంప్రదించగలరు.
సెల్ : తణుకు - 98499 08743, 94405 68632, కాకినాడ - 98499 08742, 94401 28889

తణుకు, సం/- జిల్లా మేనేజరు

గోదావరిలో దూకి మహిళ ఆత్మహత్య

యలమంచిలి: మండలంలోని చించినాడ వశిష్ఠ గోదావరి నది వంతెనపై నుంచి దూకి దంపనబోయిన అనంతలక్ష్మి (58) బుధవారం ఆత్మహత్య చేసుకుంది. ఏలూరు మండలం ఫత్తేబాదకు చెందిన ఆమె కుమారుడు చించినాడ గ్రామ సచివాలయంలో ఉద్యోగం చేస్తుండటంతో మూడేళ్ల నుంచి చించినాడలోనే ఉంటోంది. ఆమె బుధవారం ఉదయం నుంచి కనపడడం లేదు. గురువారం సాయంత్రం గోదావరిలో అనంతలక్ష్మి మృతదేహం బయటపడింది. ఆమె కుమారుడు వెంకట సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జాజుల విజయ్ నాగ ప్రసాద్ కేసు నమోదు చేశారు. మృతదేహానికి పంచనామా, పోస్టుమార్టం పూర్తి చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు-సహిత-వేలంపాట నోటీసు

ఆర్.ఓ.సి.నెం.47022(32)/96/2019 రెవెన్యూ కార్యాలయము- టిటిడి తేది: -02-2023

భీమవరంజిల్లా, తాడేపల్లిగూడెం మండలము, మాధవరం గ్రామము నందలి తిరుమల తిరుపతి దేవస్థానమునకు చెందిన వ్యవసాయ భూములు లెక్క ఎక.4.24 సెంట్లు విస్తీర్ణము కలిగిన ఈ క్రింది కనబరిచిన సర్వే నెంబరు కలిగిన భూములను ఫిబ్రవరి-2023- జనవరి -2026 సంవత్సరమునకు కౌలు /లీజు కై ఇవ్వడానికి తిరుమల తిరుపతి దేవస్థానముల సంయుక్త కార్యనిర్వహణాధికారి, తిరుపతి వారు నిర్ణయించారు. సదరు ఒక్కొక్క సర్వే నెంబరు భూముల కౌలు నందు ఆసక్తియున్న వారి నుండి సీల్డు టెండర్లు ఆహ్వానించబడినవి. టెండరు సహిత వేలం పాట జరుగు స్థలం గ్రామ సచివాలయము, మాధవరం, తాడేపల్లి గూడెం, భీమవరం జిల్లా తేది : 15.02.2023 ఉదయం 11.30

క్రమ సంఖ్య	గ్రామము మరియు మండలం	సర్వే నెం.	భూ విస్తీర్ణము ఎక. సెంట్లు	నిర్ణయించిన ఇ.ఎం.డి. ధరావత్తు మొత్తము
1	మాధవరం గ్రామం తాడేపల్లి గూడెం	1042/1	0.34	1000.00
2		988	0.36	1000.00
3		995	3.54	3500.00

టెండరు ఫారములు (దరఖాస్తు) కావలసిన వారు రూ.200/- (అక్షరాల రూపాయలు రెండు వందలు మాత్రమే) మరియు జి.ఎస్.టి 18% కలిపి మొత్తము రూ.236/- తిరుపతిలో చెల్లుబాటు అయ్యే విధంగా కార్యనిర్వహణాధికారి, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి వారి పేరున తీసిన డిమాండు డ్రాఫ్టు ను సమర్పించి సహాయ కార్యనిర్వహణాధికారి(రెవిన్యూ), తిరుమల తిరుపతి దేవస్థానములు, పరిపాలన భవనము, తిరుపతి వద్ద నుండి లేదా వేలం ప్రారంభించేముందు తేది: 15.02.2023 ఉ.11.00 గం.ల వరకు లేదా తిరుమల తిరుపతి దేవస్థానముల అధికారిక వెబ్‌సైట్ www.tirumala.org నందు డౌన్‌లోడ్ చేసుకుని కూడా పొందవచ్చును. నింపబడిన / పూరించిన సీల్డు టెండరు ఫారములు వేలం ప్రారంభించేముందు తేది. 15.02.2023 ఉ.11.30 గం.ల వరకు స్వీకరించబడును. తిరుమల తిరుపతి దేవస్థానమువారు నిర్ణయించిన ప్రకారం ఇ.ఎం.డి కొరకు డి.డిలను జతపరచకుండా సమర్పించిన /దాఖలు చేసిన దరఖాస్తులు నిర్ణీత దినము, సమయము దాటిన తరువాత సమర్పించిన / అందిన టెండరు దరఖాస్తులు / తిరుమల తిరుపతి దేవస్థానముల నిర్దేశించిన నియమ నిబంధనలు పాటించకుండా సమర్పించిన దరఖాస్తులు తిరస్కరించబడును. ఎట్టి కారణములు చూపకుండా ఏ స్థాయిలో నైనా/ సందర్భములోనైనా ఈ బహిరంగ వేలమును ఆమోదించుటకు గానీ / తిరస్కరించుటకుగానీ / వాయిదా వేయుటకుగానీ తిరుమల తిరుపతి దేవస్థానముల యాజమాన్యమునకు సంపూర్ణ అధికారము కలదు.

ROC No.PR4/13951/Adv.No.376/PRO/2023 /Dt:02.02.2023 కార్యనిర్వహణాధికారి

సాక్షి క్లాసిఫైడ్స్



- 1 సెంటు 30 వేలు 1చ॥గ 610రూ, 25సెంట్లు భూమిలో 100 ఎర్రచందనం మొక్కలతో కేవలం 7.50 & 8.50లక్షలు పట్టాదారు పాసు పుస్తకం కలదు. 10సం॥లకు సుమారు కోటి రూపాయలు పైనే ఆదాయం. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9908188866 [G-754008]

FLAT FOR SALE

- ఏలూరు సిటీ : రైల్వే స్టేషన్ దగ్గరలో 2 బెడ్ రూమ్ లగ్జరీ ఫ్లాట్లు (1200 చ॥ అడుగులు) అన్ని ఆధునిక వసతులతో అమ్మకమునకు కలవు. ఫోన్ : 98481 26426, 83281 00912 [V-1722]



- We Release your pledged gold బంగారం బ్యాంకుల్లో ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-5556]

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786668]
- బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888 [B-1197739]

BUSINESS OFFER

- MLM డైరెక్ట్ సెల్లింగ్‌లో లైఫ్ సెటిల్‌మెంట్ కొరకు సిన్సియర్‌గా వర్క్ చేయగల లీడర్స్‌కు స్వాగతం. మేము సక్సెస్ అయ్యాము. మిమ్మల్ని సక్సెస్ చేస్తాం. వెంకట్. 9908907147. [M-1190511]

HEALTH CARE

ఆయుర్వేదం

- బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడను. సంప్ర: 9603055647, 7995392747 [G-932]



- టీమ్ లీడర్స్ కావలెను. స్మార్ట్ ఫోన్ ఉండి మీ ఇంటి నుండి మీ ఫ్రీ టైమ్‌లో పనిచేయండి జీవితాన్ని అద్భుతంగా మార్చుకోండి. వివరములకు సంప్ర: 9848604276 [P-1144953]

- తాడేపల్లిగూడెం పెద తాడేపల్లి హాస్పటల్‌లో పని చేయడానికి సెక్యూరిటీ గార్డ్స్ & హౌస్‌కీపింగ్ స్త్రీ, పురుషులు కావలెను. డ్యూటీ 12 గం॥ PF+ESI కలదు. Age: 25 to 55 yrs ✆ 73860 12524, 92463 25282 [B-786553]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-779873]
- ఈవెంట్ మెనేజ్‌మెంట్ లో వర్క్ చేయడానికి ఫీమేల్ స్టాఫ్ అ.కా.ను. జీ. 25K to 39K ఇంట్రెస్టెడ్ ఉన్నవారు రెస్యూమ్ పంపండి వాట్సాప్ 6281159171. [HA-28601]
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం, జీ: 16K ఎజెంట్ కమీషన్ 3K. ఫోన్: 7569955551, 9848571888. [H-786829]
- ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ J.Group కంపెనీ హైదరాబాద్‌లో పని చేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను. Age: 18 to 30, సాలరీ: 14,000 to 40,000/- + కమీషన్. Qualification: 10th, ఇంటర్, డిగ్రీ. ఫోన్: 9666688883. [HA-716]



గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జిల్లాలో 'పాప్‌కార్న్' సినీ బృందం సందడి


మావుళ్లమ్మ వారి సన్నిధిలో సినీనటి అవికా గోర్

సాక్షి, భీమవరం : 'పాప్‌కార్న్' సినిమా బృందం భీమవరంలో గురువారం సందడి చేసింది. పట్టణంలోని డాక్టర్ సీఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఈ చిత్రం హీరో హీరోయిన్లు సాయి రోనాక్, అవికా గోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో ముచ్చటించారు. తాను నటించిన 'చిన్నారి పెళ్లికూతురు' సీరియల్‌తో పాటు 'ఉయ్యాల జంపాల' సినిమాను తెలుగు ప్రేక్షకులు బాగా ఆదరించారని అవికాగోర్ సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా తన తాజా చిత్రం 'పాప్‌కార్న్'ని కూడా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ చీడే సత్యనారాయణ, ప్రిన్సిపాల్ సకుమళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

మావుళ్లమ్మకు పూజలు

సినీ నటి అవికా గోర్ శ్రీమావుళ్లమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను ఆలయ మర్యాదలతో సత్కరించారు.

తాడేపల్లిగూడెంలో...

తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలోనూ 'పాప్‌కార్న్' చిత్ర బృందం గురువారం సాయంత్రం సందడి చేసింది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా వచ్చిన హీరో హీరోయిన్లు సాయి రోనాక్, అవికా గోర్‌లకు విద్యార్థులు జోష్‌తో స్వాగతం పలికారు.

4న న్యాయవాదుల సదస్సు

హాజరుకానున్న నలుగురు హైకోర్టు జడ్జిలు


మాట్లాడుతున్న నరసాపురం బార్ అసోసియేషన్ ప్రతినిధులు

నరసాపురం : నరసాపురంలో ఈ నెల నాలుగో తేదీ శనివారం నిర్వహించనున్న న్యాయవాదుల సదస్సుకు నలుగురు హైకోర్టు న్యాయమూర్తులు హాజరుకానున్నారని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామన బుజ్జి తెలిపారు. గురువారం కోర్టు లైబ్రరీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఏపీ స్టేట్ బార్ అసోసియేషన్, నరసాపురం బార్ అసోసియేషన్, పాలకొల్లు బార్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నరసాపురం వైఎన్ కళాశాల పీజీ సెమినార్ హాలులో సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నరసాపురంలో 15 ఏళ్ల తర్వాత ఇలాంటి సదస్సు జరుగుతోందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగే ఈ సదస్సులో హైకోర్టు జడ్జిలు జస్టిస్ ఆకుల శేషసాయి, జస్టిస్ నయనాల జయసూర్య, జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి, జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్ పాల్గొంటారని వివరించారు. వారితో పాటు జిల్లా జడ్జి సీహెచ్ పురుషోత్తం కుమార్, స్టేట్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ గంటా రామారావు హాజరవుతారని తెలిపారు. పలు చట్టాలు, కోర్టు వ్యవహారాల్లో అనుసరించాల్సిన పద్ధతులపై యువ న్యాయవాదులకు అవగాహన కల్పిస్తూ న్యాయమూర్తులు ప్రసంగిస్తారని చెప్పారు. స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యుడు కలిగినీడి చిదంబరం సహకారంతో ఈ సదస్సు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ సమావేశంలో నరసాపురం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి ఫణికర్, సీనియర్ న్యాయవాది పోలిశెట్టి బాబ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయవాది నారిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఐదుగురికి జైలు

పెంటపాడు : ప్రత్తిపాడు పంక్చర్ షాపులో చోరీ కేసులో ఐదుగురికి ఆరేసి నెలల చొప్పున జైలు శిక్ష విధిస్తూ తాడేపల్లిగూడెం సెకండ్ ఏజేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి చావలి రమ్య తీర్పు ఇచ్చారు. పెంటపాడు ఎస్సై జి.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. 2021 ఆగస్టు నెలలో ప్రత్తిపాడు సెంటర్‌లోని దార్లంక సూర్యభాస్కరరావుకు చెందిన టైర్లు, పంక్చర్ షాపులో వీల్‌బోల్ట్ మెషీన్, 25 మీటర్ల మెషీన్ ట్యూబ్ తదితర వస్తువులు చోరీకి గురయ్యాయి. దీంతో నాటి ఎస్సై కె.చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. ఏలూరు మండలం బూరాయిగూడెం, వెంకటాపురం గ్రామాలకు చెందిన పెరుమాళ్ల రాజు, పెరుమాళ్ల కిరణ్‌కుమార్, పెరుమాళ్ల తంబి, అల్లూరి కిషోర్, పెరుమాళ్ల శ్రీనివాసరావులు నిందితులుగా రుజువుకావడంతో జైలుశిక్ష విధించారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ ఏబీ అప్పారావు వాదనలు వినిపించగా కోర్టు కానిస్టేబుల్ వి.సత్యనారాయణ సహకరించినట్లు ఎస్సై తెలిపారు.

హౌసింగ్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

ఏఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లను సరెండర్ చేసిన పీడీ

నూజివీడు: నూజివీడు మండలం తుక్కులూరు జగనన్న కాలనీల్లో లబ్ధిదారులకు నిర్మాణ సామగ్రి తగ్గించి ఇస్తున్న హౌసింగ్ అధికారులపై ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ అధికారుల నిర్వాకాన్ని గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ దృష్టికి తీసుకెళ్లారు. విజిలెన్స్ విచారణ వేయాలని కోరారు. తుక్కులూరు జగనన్న కాలనీల్లో దాదాపు 200లకు పైగా గృహాలు మంజూరయ్యాయి. హౌసింగ్ ఏఈ సతీష్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం సామగ్రి ఇవ్వకుండా తగ్గించి ఇస్తున్నారని లబ్ధిదారులు ఎమ్మెల్యే ప్రతాప్ దృష్టికి తీసుకెళ్లారు. బెస్‌మెంట్ లెవల్‌కు ఒక్కొక్క లబ్ధిదారుడికి ఇనుప చువ్వలు 8 ఎంఎం, 10 ఎంఎం, 12 ఎంఎం సైజు 15 చొప్పున ఇవ్వాల్సి ఉండగా, 14 చొప్పున మాత్రమే ఇస్తున్నారని, శ్లాబ్ సమయంలో 8 ఎంఎం చువ్వలు 30 ఇవ్వాల్సి ఉండగా 28 మాత్రమే ఇస్తున్నారని వాపోయారు. సిమెంట్ బస్తాకు ముఠా కూలి కింద రూ.13 వసూలు చేస్తున్నారని, ఇనుమును రెండుసార్లు లోడు చేసినందుకు దాదాపు రూ.800 వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం

తుక్కులూరులో అవకతవకల విషయాన్ని ఎమ్మెల్యే ప్రతాప్ హౌసింగ్ పీడీ టి.వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన హుటాహుటిన నూజివీడు వచ్చారు. ఎమ్మెల్యే ప్రతాప్‌ను కలిసి, అనంతరం స్థానిక అధికారులను తీసుకొని తుక్కులూరు జగనన్న కాలనీకి వెళ్లి లబ్ధిదారులను సమస్య అడిగి తెలుసుకున్నారు. తప్పు చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని, ఏఈ, ఇరువురు వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను తన కార్యాలయానికి సరెండర్ చేస్తున్నట్టు పీడీ చెప్పారు.

బస్ కాంప్లెక్స్ వద్ద వ్యక్తి మృతదేహం


భీమవరం బస్‌కాంప్లెక్స్ వద్ద వ్యక్తి మృతదేహం

సాక్షి, భీమవరం : స్థానిక బస్ కాంప్లెక్స్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉందని వార్డు సచివాలయ సెక్రటరీ జి.లక్ష్మీకుమారి ఫిర్యాదు చేశారని వన్‌టౌన్ సీఐ అడబాల శ్రీను గురువారం తెలిపారు. నాలుగు రోజులుగా బస్ కాంప్లెక్స్ పరిసరాల్లో తిరుగుతున్న వ్యక్తి మృతి చెందినట్టు చెప్పారు. సుమారు 50 ఏళ్ల వయస్సు ఉండి, నలుపురంగు పొడవు చేతుల చొక్కా, ఖాకీరంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, ఆచూకీ తెలిసిన వారు ఫోన్ నెంబర్లు 94407 96632, 08816 244333లో సంప్రదించాలని పేర్కొన్నారు.

చోరీ కేసులో ముద్దాయికి రెండేళ్ల జైలు

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో జరిగిన రెండు చోరీ కేసుల్లో ముద్దాయికి రెండేళ్ల జైలు శిక్ష విధించినట్టు సీఐ అఖిల్ జామా గురువారం తెలిపారు. 2022వ సంవత్సరంలో స్థానిక బ్రాడీపేట ఎల్ఐసీ బ్రాంచ్ ఏరియా, చింతలతోట ప్రాంతాల్లో జరిగిన చోరీ కేసుల్లో కె.మోహనరావు ముద్దాయిగా రుజువు కావడంతో జడ్జి పి.భానుసాయి ఒక్కో కేసులో ఏడాది చొప్పున రెండేళ్లు జైలు శిక్ష విధించినట్టు చెప్పారు. పోలీసులు కె.రాజేష్, ఎస్ చక్రవర్తి సహకరించినట్లు తెలిపారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

ఉండి: కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఉండి మండలం పెదపుల్లేరు గ్రామానికి చెందిన దొంగ శ్రీను (52) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్సై గంగాధరరావు తెలిపారు. అనారోగ్యానికి అధిక మొత్తంలో ఖర్చవుతుందన్న మనస్తాపంతో గురువారం మధ్యాహ్నం గడ్డి నివారణ మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. దీంతో కుటుంబీకులు అతనిని భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారని చెప్పారు. శ్రీను కుమారుడు సునీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

డి.జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., ప.గో.జిల్లా, ఏలూరు, బ్రాంచి : తాడేపల్లిగూడెం బజారు

బహిరంగ వేలము ప్రకటన

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం గ్రామములో గల DCC బ్యాంకు బ్రాంచి తాడేపల్లిగూడెం బజారు ఆఫీసు నందు ఈ దిగువ తెలిపిన బకాయి బాకీదారులు సదరు బ్యాంకులో లోను తీసుకుని తిరిగి చెల్లించకపోవుట వలన వీరు బ్యాంక్ కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులను ఈ దిగువ తెల్పిన తేదీలలో డిప్యూటీ రిజిస్ట్రార్/ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఏలూరు వారి ఉత్తర్వుల ప్రకారము ది.06.02.2023వ తేది సోమవారం,ది.07.02.2023 మంగళవారం, ది.08.02.2023 బుధవారం రోజున జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఏలూరు మేనేజరు DCC బ్యాంకు / సేల్ ఆఫీసరు వారిచే డిసిసి బ్యాంక్ బ్రాంచ్ తాడేపల్లిగూడెం బజారు ఆఫీస్ భవనము నందు ఈ దిగువ తేదీలలో బహిరంగముగా వేలము వేయబడును. కావున ఆసక్తి గలవారు వేలము పాటలో పాల్గొనవచ్చును.

క్ర. నెం.	ఇ.పి.నెం.	బకాయి బాకీదారుని పేరు	ఆస్తి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం (చ.గజాలు)	సరి హద్దులు	చెల్లించవలసిన మొత్తము రూ.	వేలము వేయు తేదీ, సమయం, స్థలము
1.	155/22-23 154/22-23	రంభిపాటి వెంకటేశ్వరరావు S/o రామారావు	ఉండ్రాజవరం గ్రామం ఉండ్రాజవరం మండలం	ACC Roofed House in R.S.No. 267	150 Sq.Yds	కలవు	రూ.8,37,451/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.08.02.2023, ఉ.11.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
2.	106/21-22	బట్టా రామ్‌ప్రసాద్ S/o రెడ్డియ్య	తాడిపూడి గ్రామం తాళ్ళపూడి మండలం	132/3	250 Sq.Yds	కలవు	రూ.3,77,697/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.08.02.2023, మ.12.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
3.	15/22-23	మేకా కోటిలక్ష్మి W/o నాగేశ్వరరావు	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No. 4 in R.S.No. 64/2A	177 Sq.Yds	కలవు	రూ.1,25,409/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.08.02.2023, మ.01.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
4.	104/22-23	అడపా భాగ్యలక్ష్మి W/o త్రివిక్రమరావు	అప్పారావుపేట గ్రామం తాడేపల్లిగూడెం మండలం	242/6	145.20 Sq.Yds	కలవు	రూ.85,000/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.08.02.2023, సా.04.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
5.	106/22-23	లాయి బాపిరాజు S/o దానయ్య	యర్నగూడెంపాడు గ్రామం ఉంగుటూరు మండలం	151/1C	157.50 Sq.Yds	కలవు	రూ.3,22,997/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.08.02.2023, సా.04.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
6.	103/22-23	యలగంటి కృష్ణ S/o వెంకటేశ్వరరావు	అనంతపల్లి గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No. 585/2C	145.50 Sq.Yds	కలవు	రూ.2,09,626/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.07.02.2023, ఉ.11.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
7.	108/22-23	ఒడి మణికంఠ S/o లక్ష్మీనారాయణ	అవపాడు గ్రామం నల్లజర్ల మండలం	223/2	145.20 Sq.Yds	కలవు	రూ.2,81,457/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.07.02.2023, మ.12.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
8.	107/22-23	కూనసాముల రవిబాబు S/o వెంకయ్య	గుళ్ళపాడు గ్రామం ఉంగుటూరు మండలం	RCC Building in R.S.No. 42/2	145.20 Sq.Yds	కలవు	రూ.3,68,563/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.07.02.2023, మ.01.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
9.	238/19-20 219/19-20	మారిశెట్టి వెంకటలక్ష్మి W/o రాంబాబు	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.24 in R.S.No. 31/3	205.33 Sq.Yds	కలవు	రూ.8,86,527/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.07.02.2023, మ.02.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
10.	221/19-20 220/19-20 238/19-20	కోలంగపట్నం పి.వి.ప్రసన్నకుమార్ S/o శ్రీనివాస్	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.52 in R.S.No. 31/3	256.69 Sq.Yds	కలవు	రూ.13,79,489/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.07.02.2023, మ.03.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
11.	84/22-23 85/22-23 86/22-23 87/22-23 88/22-23	1.కంటి వెంకట సూర్య శ్రీదేవి W/o వెంకటరత్నం 2.కంటి వెంకట రవిశేఖర్ S/o వెంకటరత్నం	పోలవరం గ్రామం పోలవరం మండలం	RCC Building in R.S.No.63/4A with Door No.9-14	299 Sq.Yds	కలవు	రూ.14,56,374/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.07.02.2023, సా.04.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
12.	61/22-23 62/22-23	వెంకటబాల శ్రీనివాస్ S/o ఆంజనేయశాస్త్రి	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No. 30 in R.S.No. 64/2A	199 Sq.Yds	కలవు	రూ.7,56,087/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.07.02.2023, సా.04.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
13.	181/22-23 182/22-23 180/22-23	ఆడారి వాసులు S/o అప్పలనాయుడు	ప్రత్తిపాడు గ్రామం పెంటపాడు మండలం	Residential Site in R.S.No.261 /3 & 261/2	387.20 Sq.Yds	కలవు	రూ.9,88,481/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.08.02.2023, ఉ.11.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
14.	307/19-20 331/19-20 332/19-20 333/19-20 335/19-20 336/19-20 287/19-20 334/19-20	బీరా దానమ్మ S/o చంద్రరావు	కుంచనపల్లి గ్రామం తాడేపల్లిగూడెం మండలం	Tailed House in R.S.No. 356/1	193 Sq.Yds	కలవు	రూ.31,31,914/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.08.02.2023, మ.12.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
15.	3/22-23 151/22-23 2/22-23	దొంగల శ్రీలక్ష్మి W/o పి.పి.బ్రహ్మ సిద్ధేశ్వరరాజు	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No. 850/5B	242 Sq.Yds	కలవు	రూ.9,36,648/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.08.02.2023, మ.01.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
16.	230/19-20 216/19-20 229/19-20	గొట్టుముక్కల సూరపరాజు S/o మార్కండేయులు	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.50 in R.S.No. 31/3	220 Sq.Yds	కలవు	రూ.13,85,005/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.08.02.2023, మ.02.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
17.	285/19-20	మాసెట్టి ఏసుబాబు S/o రామారావు	జి.పంగిడి గ్రామం కొవ్వూరు మండలం	RCC Building in R.S.No. 40/2	100 Sq.Yds	కలవు	రూ.3,24,843/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.08.02.2023, మ.03.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
18.	234/19-20 217/19-20 228/19-20 237/19-20 235/19-20 218/19-20 236/19-20	కీర్తి మరిదేశ్వరరావు S/o లక్ష్మణరావు	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.in 25&26 R.S.No. 31/3	227.33 Sq.Yds	కలవు	రూ.26,04,848/- + తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు	ది.08.02.2023, సా.04.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు

షరతులు: 1) వేలములో పాల్గొనదలచినవారు వేలమువేయు అధికారి వద్ద రూ.10,000/-లు ధరవత్తు ముందుగా చెల్లించి పాల్గొనవలెను. 2) వేలము పాట అయిన వెంటనే హెచ్చు పాటదారుకు వేలము ఖరారు చేయబడును. 3) సదరు సొమ్ములో 15% పాట పూర్తి అయిన వెంటనే చెల్లించవలెను. 3) మిగిలిన సొమ్ము వేలము జరిగిన తేది నుండి 15 రోజులలో పూర్తిగా చెల్లించవలెను. 4) సి.డి.ఆర్/ఓ.ఎస్.డి. డి.సి.సి.బి బ్యాంక్, ఏలూరు వారి నుండి క్రయ దస్తావేజులు సొంత ఖర్చులపై రిజిస్ట్రేషన్ చేయించుకొనవలెను. 5) వేలము పాట ఏ కారణము చూపకనే రద్దు పరచుటకు గానీ, వాయిదా వేయుటకు గాని సేల్ ఆఫీసర్ వారికి సర్వహక్కులు వున్నవి. 6) వేలమునకు సంబంధించిన సేల్ ఆఫీసర్ ద్వారా గానీ, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్, డిసిసి బ్యాంక్ ద్వారా గాని తెలుసుకోనవచ్చును.. 7) పాటదారులు ఎవరు హాజరుకాని యెడల సదరు వేలం వేయు ఆస్తులు బ్యాంకు ఖ దాఖలు చేయబడును. 8) బాకీదారులు తనఖా పెట్టబడిన పై స్థిరాస్తిపై సంఘమునకు మరేఇతర బకాయిలున్ననూ సదరు బకాయి పాట సొమ్ము నుండి వసూలు చేయబడును.

స్థలము : తాడేపల్లిగూడెం
ది.25.01.2023

నరెడ్డి శ్రీనివాస్ సేల్ ఆఫీసర్ /బ్రాంచ్ మేనేజర్
జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్. ఏలూరు,
తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్

క్లుప్తంగా

వృద్ధులకు, పిల్లలకు అన్నదానం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పడాల జీవన సంధ్య వృద్ధాశ్రమంలోను, లార్డ్స్ ఆఫ్ లైఫ్ చిల్డ్రన్ హోంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ డైమండ్స్ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం చేశారు. క్లబ్ చైర్‌పర్సన్ బోళ్ళ రాము మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో పేద వృద్ధులకు సేవ చేయడం, పిల్లల విద్యకు సహకరించడం స్ఫూర్తిదాయకం అన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని వెల్లడించారు. డైమండ్స్, వశిష్ట లియో క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

187 మందికి వైద్య పరీక్షలు



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం ఆధ్వర్యంలో గురువారం కడకట్లలోని జనతా చారిటబుల్ ట్రస్ట్‌లో ఉచిత షుగర్ రక్త పరీక్షా శిబిరంలో 187 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్యవైశ్య నాయకులు పేరూరి కాశయ్య ఈ శిబిరాన్ని ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు సన్నిధి సూర్యనారాయణమూర్తి, సెక్రటరీ వి.రామ్ మోహన్‌రావు, కోశాధికారి జగదీష్, మెంబర్షిప్ చైర్మన్ ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు, మదన్మోహన్ అగర్వాల్‌లు మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో మరన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీడిగుంట హరిబాబు, ఆంజనేయులు పాల్గొన్నారు.

మహిళ కడుపులో 6 కిలోల కణితి వెలికితీత



తణుకులో మహిళకు శస్త్రచికిత్స చేసి కణితిని వెలికి తీసిన వైద్యులు

తణుకు: తణుకు పట్టణానికి చెందిన ఒక ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యులు ఒక అరుదైన శస్త్రచికిత్స నిర్వహించారు. పెంటపాడు మండలం ముదునూరుపాడు గ్రామానికి చెందిన 55 ఏళ్ల మహిళ కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యురాలు డాక్టర్ కరుణ గురువారం సుమారు 2 గంటల పాటు శ్రమించి ఆమె కడుపులోంచి సుమారు ఆరు కిలోల కణితి వెలికితీశారు. ఈ సందర్భంగా మహిళ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు కరుణ వెల్లడించారు.

వలంటీర్ సేవాదృక్పథం



తూర్పు గోదావరి జిల్లాలో వృద్ధురాలికి పింఛను అందిస్తున్న వలంటీరు ఫాతిమా

తణుకు అర్బన్: అనారోగ్యంతో బాధపడుతున్న తణుకు 29వ వార్డుకు చెందిన వృద్ధురాలికి వలంటీర్ అనీస్ ఫాతిమా పింఛన్ అందించారు. నడవలేని స్థితిలో ఉన్న జొన్నలగడ్డ సూర్యాకాంతం తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తిరుగుడుమెట్టలో బంధువుల ఇంట్లో ఉన్నారు. విషయం తెలుసుకున్న ఫాతిమా గురువారం ఆ ప్రాంతానికి వెళ్లి పింఛన్ సొమ్మును అందజేసింది.

శంకరమఠం అభివృద్ధికి రూ.56,150 విరాళం అందజేత

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని చిన్న వంతెన వద్ద వేంచేసియున్న శంకరమఠం అభివృద్ధికి మఠంలోని మహిళా సభ్యులు అందరూ కలిసి గురువారం రూ 56,150 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మఠం నిర్వాహకులు బాపయ్యశర్మ, వారణాసి దత్తాత్రేయ శర్మ, ఆదూరి కృష్ణమోహన్‌లు మాట్లాడుతూ మఠం మరింతగా అభివృద్ధి చెందాలని, స్వామి, అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, లోక కళ్యాణం జరగాలని ఆకాంక్షించారు.

గేదెల చోరీ కేసులో ఐదుగురికి జైలు

తాడేపల్లిగూడెం రూరల్: గేదెల చోరీ కేసులో నేరం రుజువు కావడంతో ఐదుగురికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు చెప్పారని రూరల్ సీఐ మూర్తి తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడేపల్లిగూడెం పరిసర గ్రామాల్లో 2021వ సంవత్సరంలో గేదెలు చోరీకి గురయ్యాయన్నారు. ఈ కేసులో ఏలూరు మండలం వెంకటాపురం పంచాయతీ పరిధి బూరాయిగూడెం గ్రామానికి చెందిన పెరుమాళ్ళ రాజు, పెరుమాళ్ళ కిరణ్‌కుమార్, పెరుమాళ్ళ తంబి, అల్లూరి కిషోర్, పెరుమాళ్ళ శ్రీనివాసరావులను అప్పట్లో అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా నేరం రుజువు కావడంతో మెజిస్ట్రేట్ రమ్య ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారని రూరల్ సీఐ ఎస్‌వీవీఎస్.మూర్తి తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వృద్ధురాలికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ నిష్పక్షపాతం సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. గురువారం సాయంత్రం తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ప్రజల్ని ఎలా దోచేయాలని చూసిందని.. నేడు జగన్ పాలనలో ప్రజాసమస్యలు ఎలా పరిష్కరించాలనే ఆలోచన చేస్తున్నామన్నారు. ఏనాడు సమాజానికి ఏం కావాలనే ఆలోచన టీడీపీ చేయలేదన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాఠశాలలకు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పిస్తూ బైజూస్ ద్వారా ఆధునిక సాంకేతిక విద్యను అందుబాటులోకి తెచ్చారన్నారు. విద్యార్థుల మోముల్లో సంతోషం వెల్లివిరుస్తుందన్నారు. నాడు విద్యార్థుల భవిష్యత్‌ను టీడీపీ పక్కన పెట్టేసిందన్నారు. 70 ఏళ్ల వయస్సులో తాను ఏం చేయలేనని తెలిసి చంద్రబాబు తన పుత్రుడు లోకేష్‌నాయుడును పాదయాత్ర పేరిట ప్రజల్లోకి పంపించాడన్నారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్న చందంగా లోకేష్ పాదయాత్ర ఉందన్నారు. కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని లోకేష్ రాష్ట్రాన్ని ఏం ఉద్ధరిస్తాడని ప్రశ్నించారు. టీడీపీకి చెల్లుచీటీ పడిందనే విషయాన్ని ఆ పార్టీ గుర్తించాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు ఇబ్బంది పడిపోతున్నారన్నట్టు టీడీపీ ప్రచారం చేస్తోందన్నారు. దొంగ నాటకాలు కట్టిపెట్టాలని హితవు పలికారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ పానుకుమాటి శేషులత, సర్పంచ్ రాజమహేంద్రవరపు లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ సూర్పని రామకృష్ణ, ఎమ్పీటీసీలు మట్టా సత్యనారాయణ, మార్లపూడి సుబ్బారావు, వెంకట్రావుపాలెం సర్పంచ్ ఎలిపే గాంధీ, ఉప సర్పంచ్ మేణ్ణి రామారావు, సొసైటీ చైర్మన్‌లు వెలిశెట్టి నరేంద్రకుమార్, జడ్డు హరిబాబు, చిక్కాల సత్యనారాయణ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ముప్పిడి వెంకట్రామిరెడ్డి (పెద్దబ్బులు రెడ్డి), మండల సేవాదళ్ చైర్మన్ కొండుబోయిన కృపావరం, మండల సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్ కుమార్, తహసీల్దార్ వైకేవీ.అప్పారావు, ఎంపీడీవో ఎం.వెంకటేష్, హౌసింగ్ డీఈ కేవీవీఎస్.ప్రసాద్, ఏపీఎం జీవీకేడీఎం.లక్ష్మి, ఏపీవో ఏవీవీఎస్‌వీ.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి టి.పవన్‌కుమార్, హౌసింగ్ ఏఈ వైవి.వెంకట్రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఆర్.శ్రీనివాస్, పీఆర్ ఏఈ జి.పవన్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

7న తణుకులో ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం

తాడేపల్లిగూడెం (టీఓసీ): తణుకు భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో ఈ నెల 7వ తేదీన సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగుల పిల్లలకు అవసరమైన ఉచితంగా ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహించనున్నట్లు తాడేపల్లిగూడెం మండల విద్యాశాఖ అధికారి వి.హనుమ తెలిపారు. పట్టణంలో గురువారం ఆయన వివరాలు వెల్లడించారు. తాడేపల్లిగూడెం మండలంలో 1 వ తరగతి నుంచి 10వ తరగతి వరకు వివిధ పాఠశాల్లో చదువుతున్న దివ్యాంగుల విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలు నిమిత్తం నిర్ధారణ శిబిరం జరుగుతుందని, అవసరమైన తల్లిదండ్రులు వారి పిల్లలను తణుకు భవిత కేంద్రానికి తీసుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కే బాల ఈశ్వరయ్య మాట్లాడుతూ వైకల్య లోపం కలిగి ఉండి సదరం సర్టిఫికెట్ లేకపోయినా శిబిరానికి రావచ్చునని వెల్లడించారు. వైద్య నిపుణులు అవసరమైన ఉపకరణాలు నిర్ధారిస్తారని, శిబిరానికి వచ్చే వారు సదరం సర్టిఫికెట్, విద్యార్థి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్‌లు, వైకల్యం కన్పించే విధంగా రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని, మరన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 99488 53229ను సంప్రదించాలని కోరారు.

ఘనంగా సామూహిక కైలాస గౌరీ నోములు



వాసవి సత్రంలో సామూహిక కైలాస గౌరీ నోములు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఆర్యవైశ్య మహిళా, వనిత మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరీ సత్రంలో గౌరీదేవికి సామూహిక కైలాస గౌరీ నోములు మహిళలచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణ పరిసర గ్రామాల నుంచి సుమారు 1000 మంది మహిళలు పాల్గొని విశేష పూజలు జరిపించారు. హాజరైన మహిళలకు అమ్మవారి పసుపు, కుంకమ, జాకెట్టు ముక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు ఆలపాటి అచ్యుత లక్ష్మి, కార్యదర్శి నున్న శ్రీనాగలక్ష్మి, ఆర్యవైశ్య మహిళలు కొండూరి కనకదుర్గ, పొన్నగంటి స్వర్ణకాంతి, మాటూరి శిరీష, మహిళ సంఘం కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు కొనకల్ల హరినాధ్, మండవల్లి చెన్న నాగేంద్ర, బ్రహ్మాజీ, బాల త్రిపుర సుందరం, సీమకుర్తి రాజా, పసుమర్తి అనిల్ తదితరులు పర్యవేక్షించారు.

వాసవి ఆలయానికి శ్రీశైల మల్లిఖార్జునస్వామి తలపాగా



శ్రీశైలం తీసుకువెళ్ళే తలపాగాను దర్శిస్తున్న ఆర్యవైశ్యులు, మహిళలు తదితరులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరీ పంచాయతన క్షేత్రానికి శ్రీశైలం మల్లిఖార్జున స్వామి వారికి సమర్పించే తలపాగాను గురువారం ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో తీసుకువచ్చారు. పెంటపాడు మండలం రామచంద్రపురం గ్రామస్తులైన అందే సత్యం, కోటమ్మ దంపతులచే ఈ తలపాగా నేయబడింది. స్వామివారి తలపాగాను దర్శించిన వారిలో కాశీ విశ్వనాథ శివ పీఠం స్వాములు, వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్యులు, మహిళలు, భక్తులు విశేషంగా పాల్గొని దర్శించారు. ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో అందే సత్యం, కోటమ్మ దంపతులను సత్కరించి, అమ్మవారి చీర సమర్పించారు. ఈ కార్యక్రమంలో అచ్యుత లక్ష్మి, స్వర్ణ, రాణి, వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేయాలి



తణుకులో తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న దివ్యాంగులు

తణుకు టౌన్: దివ్యాంగుల సంరక్షణ కోసం 2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని భారత దివ్యాంగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కట్టా సతీష్ కోరారు. గురువారం అఖిల భారత దివ్యాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో తణుకు తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చే గృహాలను దివ్యాంగులకు ఉచితంగా నిర్మించాలని కోరారు. ఎటువంటి షరతులు లేకుండా పింఛన్లు అందించాలని ఆయన కోరారు. పక్షవాతంతో బాధపడుతున్న దివ్యాంగులకు కొత్త పింఛన్‌లు మంజూరు చేయాలన్నారు. దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వేంద్ర లక్ష్మణ్, ఎస్ సుబ్బారావు, చదలవాడ నవీన్, బిందు త్రివేణి, సత్యనారాయణ, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో తణుకు విద్యార్థుల ప్రతిభ



అండర్ 14 పెన్సింగ్ పోటీల్లో తృతీయ స్థానాలు సాధించిన పతకాలతో తణుకు విద్యార్థులు

తణుకు టౌన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల కర్నూలులో జరిగిన 66వ రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో తణుకు రూరల్ మండలం తేతలి గ్రామంలోని స్టెప్పింగ్ స్టోన్స్ స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ కె రాజశేఖర్ తెలిపారు. ఈపోటీల్లో అండర్ 14 విభాగంలో తమ పాఠశాల విద్యార్థులు సీమకుర్తి రేవంత్ తృతీయ స్థానాన్ని, బాలికల విభాగంలో ఫోయిల్ టీమ్ విభాగంలో నల్లి జెస్సీఫర్, అడబాల లక్ష్మీ, పీతల వైష్ణవిలు రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఏఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఆకుల విజయవర్ధన్ అభినందించారు.

వెలంపేటలో అగ్నిప్రమాదం

పెంటపాడు: మండలంలోని వెలంపేట శివారున గురువారం జరిగిన ఒక అగ్నిప్రమాదంలో రూ. 20 వేలు ఆస్తినష్టం జరిగినట్లు గూడెం అగ్నిమాపక అధికారి జీవీ రామారావు తెలిపారు. వివరాల ప్రకారం డీవీ జగదీశ్వరరావు ఇంట్లో గీజర్ వల్ల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి ఈ ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక అధికారి తెలిపారు.

శ్రీకృష్ణ యోగ ధ్యాన మందిరంలో అరుణ హోమం

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక రామచంద్రరావుపేటలోని శ్రీకృష్ణ యోగ ధ్యాన మందిరంలో మాఘ శుద్ధ ద్వాదశి సందర్భంగా గురువారం అరుణ హోమం, సుదర్శన హోమం జరిగింది. అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ సందర్భంగా అన్నసమారాధన నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి మహిళా మార్టులు



మహిళా సమాఖ్య భవనంలో మాట్లాడుతున్న ఏపీఎం లక్ష్మి

తాడేపల్లిగూడెం రూరల్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం మహిళా మార్టులు ఏర్పాటుకు సుముఖంగా ఉందని వెలుగు ఏపీఎం జీవీకేడీఎం.లక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో స్వయం సహాయక సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం లక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత, చేదోడు పథకాల కింద లబ్ధి పొందుతున్న మహిళల్లో ఔత్సాహికులతో మహిళా మార్టులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలానికి రెండు చొప్పున మంజూరు చేసినట్లు తెలిపారు. మే నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు. డ్వాక్రా సిబ్బంది ఈ దిశగా కార్యాచరణ చేసి, మహిళా మార్టులు ఏర్పాటుకు ఔత్సాహిక మహిళలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎం.లక్ష్మి, కార్యదర్శి నూనె గౌతమి, కోశాధికారి మరపట్ల సావిత్రి, సీసీలు జి.రేఖ, ఎం.హేమ, వి.హిమబిందు, ఎస్‌కె.దావూద్, మహిళా సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన ఆహారంతోనే క్యాన్సర్‌కు దూరం



తణుకు మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో క్యాన్సర్‌పై ప్రభుత్వం రూపొందించిన ప్రతిజ్ఞ పత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

తణుకు టౌన్: కోవిడ్ అనంతరం కాలంలో వస్తున్న వ్యాధుల పట్ల వైద్యులకే అంతుబట్టడం లేదని ఖమ్మంకు చెందిన మైపీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, అభయా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మాదిరెడ్డి శ్రీదేవి చెప్పారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా గురువారం తణుకులోని ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలోని విద్యార్థినులకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ కరుటూరి రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ రుతుక్రమం సమయంలో జరిగే భావోద్వేగాల గురించి విద్యార్థినులకు వివరించారు. ఫెర్మస్ అనే హార్మోన్ స్త్రీ జాతిని ఆకర్షిస్తుందని దీని ద్వారా క్యాన్సర్లు పెరుగుతాయని వివరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న కాకినాడకు చెందిన అంకాలజిస్ట్ డాక్టర్ ప్రసబ్‌కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ రావడానికి ముఖ్యకారణం హెచ్‌పీవీ వైరస్ అని 9 నుంచి 15 సంవత్సరాల వారికి వ్యాక్సిన్ వుందని, ఈ వ్యాక్సిన్ ద్వారా క్యాన్సర్‌ను అరికట్టవచ్చని తెలిపారు. మంచిలి సీహెచ్‌సీ వైద్యాధికారి ఎల్ చాముండేశ్వరి మాట్లాడుతూ స్వచ్ఛమైన ఆకు కూరలు, డ్రైఫ్రూట్స్, ఆహారం తీసుకోవడం ద్వారా క్యాన్సర్‌ని అరికట్టవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, ఏవో డాక్టర్ డీ సుబ్బారావు, ఎన్‌సీసీ ఆఫీసర్ యూ లక్ష్మీసుందరిబాయి, స్వప్న రేక ఫౌండేషన్ సభ్యురాలు ఎం మహాలక్ష్మీ, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఐ శ్రీదేవి, వీ ఆశా జ్యోతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జీ రమ్యశ్రీ, సీహెచ్ రమేష్ బాబు, ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత బస్ పాస్‌ల పంపిణీ



తణుకులో బస్ పాస్‌లు తీసుకుంటున్న దివ్యాంగులు

తణుకు అర్బన్: ఉచితంగా బస్‌పాస్‌లు ఇచ్చేందుకు దాతలు అందిస్తున్న సహకారం ఎనలేనిదని తణుకు ఆర్టీసీ డిపో మేనేజరు పీఎస్‌వీఎం సత్యనారాయణమూర్తి అన్నారు. ఏలేటిపాడు సొసైటీ చైర్మన్ సత్తిబాబు ఆర్థిక సాయంతో గురువారం 60 మంది దివ్యాంగులకు సబ్సిడీ బస్ పాస్‌లు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగి షేక్ లాల్, అఖిల భారత దివ్యాంగ సంస్థ జిల్లా అధ్యక్షుడు వేంద్ర లక్ష్మణరావు, కట్టా సతీష్, నల్లజర్ల సుబ్బారావు, బాసా సత్యనారాయణ, ఎస్.అంజిబాబు, నీలిమ, త్రివేణి పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపు



అమ్మవారి ఆలయం వద్ద హుండీ లెక్కిస్తున్న సభ్యులు

పెంటపాడు: మండలంలోని ప్రత్తిపాడు వై. జంక్షన్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం రూ.3,99,871 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బళ్ల నీలకంఠం ఒక ప్రకటనలో తెలిపారు. హుండీ 88 రోజుల అనంతరం లెక్కింపు సమయంలో భక్తుల ద్వారా ఈ ఆదాయం సమకూరినట్లు ఈవో తెలిపారు. తాడేపల్లిగూడెం గ్రూపు దేవాలయాల ఇనస్పెక్టర్ ఎ. సృజన్‌కుమార్ పర్యవేక్షణలో ఆలయ చైర్మన్ సైపురెడ్డి రాంబాబు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆకుల రామచంద్రరావు, జవ్వాది వెంకటలక్ష్మి, కాసాని సరోజిని, నూనె శ్రీలక్ష్మి, తమ్మగంటి బాగ్యలక్ష్మి, మల్లిపూడి రత్నాకర్, ఆలయ అర్చకులు కొత్తలంక శివసత్యనారాయణ తదితరుల సమక్షంలో హుండీ లెక్కింపు జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. పలు గ్రామాలకు చెందిన ఆలయ సేవాసమితి, భజన సమాజమండలి సభ్యులు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

కుష్టు వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన అవసరం



అత్తిలి మండలం ఆరవల్లి అంగన్‌వాడీ కేంద్రంలో కుష్టువ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అత్తిలి: కుష్టు వ్యాధిపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని హెల్త్‌వర్కర్ వేణుగోపాలస్వామి అన్నారు. అత్తిలి మండలం ఆరవల్లి గ్రామంలో 252 అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టువ్యాధి లక్షణాలు, నివారణా చర్యలను వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో ఏఎన్ఎం విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త ఉండ్రాజవరపు రాణి, గుబ్బల విజయవాణి, ఆశా వర్కర్లు మాధవి, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



తణుకులో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ సత్యనారాయణ



తూర్పు విప్పర్రు లో హెల్మెట్ ధరించడం పై అవగాహన కల్పిస్తున్నా పోలీసులు

తణుకు: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు తప్పవని తణుకు పట్టణ సీఐ ముత్యాల సత్యనారాయణ హెచ్చరించారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో గురువారం నిర్వహించిన అవగాన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఇటీవల జరుగుతున్న ప్రమాదాల్లో ఎక్కువ శాతం హెల్మెట్ లేకపోవడంతోనే ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

హెల్మెట్ ధరించడం పై అవగాహన

ఇరగవరం : ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఇరగవరం ఎస్సై కె చంద్ర శేఖర్ అన్నారు. గురువారం మండలంలోని తూర్పు విప్పర్రు గ్రామంలో వాహనచోదకులకు హెల్మెట్ ధరించడం పై అవగాహన కల్పించారు. ప్రమాదాల్లో మృతి చెందిన వారిలో 72 శాతం యువకులు ఉన్నారని తెలిపారు. వీరంతా హెల్మెట్ ధరించని వారే అని తెలిపారు. అందుకే ద్వి చక్ర వాహనదారులు అందరు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం మా లక్ష్యం కాదు ,మిమ్మల్ని సురక్షితంగా ఉంచడమే మా బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.